తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, డిసెంబర్ 26, 2025 | సంపుటి-2 సంచిక-12 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily


## కేంద్రంపై ఉద్యమమే



- మోదీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతంగా వ్యతిరేక విధానాలపై పోరాటం తప్పదు
- జనవరి 19న జిల్లా కేంద్రాల్లో కార్మిక, కర్షక మైత్రిపై సభలు
- డిసెంబర్ 31,జనవరి 14 తేదీల్లో విశాఖపట్నంలో సీఐటీయూ జాతీయ మహాసభలు
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

4









# యేసయ్య దీవించు

### మెదక్ చర్చిలో అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలతో ఉత్సవాలను ప్రారంభించిన మోడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్
- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మైనం పల్లి హన్మంతరావు, పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

పంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలను వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4:30 గంటలకు మొదటి ఆరాధనతో మోడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్ దైవసందేశాన్ని అందించి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో చర్చి ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు, మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ కేక్ లను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

-మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్

వివరాలు 2లో

## పారిశ్రామిక వాడలో.. గ్రంథాలయమేదీ?

- గ్రంథాలయ ఏర్పాటుకు నాయకులు చొరవ చూపేనా
- గ్రంథాలయ రూపంలో సెస్ వసూలు చేయడమే తప్ప ఏర్పాట్లు లేదు
- గ్రంథాలయ సంస్థ చైర్మన్ మండలం పై దృష్టి సారించేనా
- సీజీఆర్ ట్రస్ట్ పై యువకుల ఆశలు

5





6

## నారు దశ.. జాగ్రత్తలే రక్ష

దేశం సుభిక్షంగా ఉండాలంటే రైతు సుభిక్షంగా ఉండాలని అంటారు. మానవాళికి అన్నం పెట్టే రైతు ఆరుగాలం కష్టపడి పండించే ఆహార ధాన్యాలను కొన్ని సార్లు ప్రకృతి ప్రకోపం, కొన్ని సార్లు చీడ పురుగుల దాడికి గురైనా, మొక్కవోని ధైర్యం, సాహసం, ప్రయత్నాలతో రైతులు తమ పంటలను కాపాడుకుంటారు. కొన్ని వైపరీత్యాలకు మనం నివారించ లేక పోయినా, కొన్నింటిని కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ నివారించవచ్చు. డిసెంబర్ 23 న రైతు దినోత్సవం సందర్భంగా మా సిరి న్యూస్ నార్సింగి మండల రిపోర్టర్ సలీం షేక్ మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ తో అన్నదాత ల వరి పంటల సస్య రక్షణ, నష్ట నివారణ పై చర్చించిన సందర్భంగా వరి రైతులకు పలు సూచనలు చేశారు. అవి మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ మాటలలో విస్తారంగా తెలుసుకుందాం.

- నార్సింగి, సిరి న్యూస్

# యేసయ్య దీవించు



- మెదక్ చర్చిలో అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు
- ప్రత్యేక ప్రార్థనలతో ఉత్సవాలను ప్రారంభించిన మోడరేటర్ రైట్ రేవరండ్ రూబెన్ మార్క్
- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మైనం పల్లి హన్మంతరావు, పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు





**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్) :** మెదక్ మహాదేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి చర్చి ప్రాంగణంలో ఉన్న సిలువ వద్ద భక్తులు క్యాండిల్స్ వెలిగించి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల సందడి తో చర్చి ప్రాంగణమంతా కిటకిటలాడింది.టీఎస్ ఆర్టీసీ క్రిస్మస్ సందర్భంగా వివిధ డిపోల నుండి ప్రత్యేక బస్సులను నడిపింది. ప్రైవేట్ వాహనాల్లోను పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం చర్చి ప్రాంగణంలో వంటలు చేసే అరగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఎస్ఐ నిర్వాహకులు భారీకేడ్లు ఏర్పాటు చేశారు. వేలాది మంది తరలివచ్చే వారికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

### ప్రత్యేకంగా వెలసిన దుకాణాలు

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ సిఎస్ఐ చర్చి ప్రాంగణంలో ప్రత్యేకంగా దుకాణాలు వెలిశాయి. ప్రజలు ఎక్కి తిరిగే రంగుల రట్నాలు, పిల్లలు ఆడుకునే ఆటవస్తువుల దుకాణాలు, స్వీట్ కార, మిఠాయి, బొమ్మలు, సర్కాస్ తో పాటు పలు రకాల దుకాణాలు వెలిశాయి. వీటిలో ప్రజలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఎంజాయ్ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో చర్చి ప్రాంగణమంతా భక్తులతో కిలుకిటలాడింది. చర్చి ప్రాంగణంలోని వద్ద భక్తులు క్యాండిల్స్ వెలిగించి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయంలోని హుండీలలో భక్తులు కానుకలు వేశారు. ఇతర రాష్ట్రాలు, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో మెదర్ పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోంది.

### ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : మైనం పల్లి హన్మంత రావు మాజీ ఎమ్మెల్యే

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది క్రిస్మస్ వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై చర్చి ప్రాంగణంలో అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు ప్రకటించారని, ఆ మేరకు నిధులు విడుదలై కొన్ని పనులు పూర్తికాగా మరికిన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల, మత బేధాలు లేకుండా పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. చర్చి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంత రావు ను మెదక్ పాస్టరేట్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. చర్చి ముందు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరుణార్తి వెంకట రమణ,శివరామ కృష్ణ లక్ష్మీనారాయణ, దాయర లింగం, భానీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల గట్టి బందోబస్తు

క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎస్పి చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సుమారు 500 మంది పోలీసులు బందోబస్త్ లో పాల్గొన్నారు.చర్చి ప్రాంగణంలో అక్కడక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు తరలి రావడంతో చర్చి ప్రాంగణమంతా కితకిటలాడింది. మెదక్ పట్టణంలో ట్రాఫిక్ స్తంభించింది. దింతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత వారం రోజులుగా సిఎస్ఐ నిర్వాహకులు, మెదక్ పాస్టరేట్ ప్రతినిధులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.























# మెదక్ చర్చిలో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

- క్రిస్మస్ శాంతి ప్రేమ కరుణకు ప్రతీక
- యేసు చూపిన బాటలో నడుచుకోవాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :**క్రిస్మస్ పండుగ శాంతి,ప్రేమ,కరుణ త్యాగం మానవీయ విలువలకు ప్రతీక అని,యేసు చూపిన బాటలో అందరూ నడుచుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మెదక్ సీఎస్ఐ చర్చిలో ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్, పాస్టర్ శాంతయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ మల్లికార్జున్ గౌడ్ స్థానిక కౌన్సిలర్ జయరాజ్, నాయకులతో కలిసి పద్మదేవేందర్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చర్చి మెదక్ ఉండడం మనందరికీ గర్వకారణం అన్నారు. శత్రువులను సైతం ప్రేమతో క్షమించాలని సూచించిన ప్రేమ మూర్తి యేసు ప్రభువు అన్నారు. ప్రేమ, దయ, కరుణ, జాలి గుణాలతో జీవించాలని, ప్రభువు సూచించిన మార్గంలో నడుచుకుందామన్నారు. అనంతరం చర్చి పాస్టర్ శాంతయ్య ఆధ్వర్యంలో పద్మాదేవేందర్ రెడ్డి, శేరి.సుభాష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చర్చి ప్రాంగణంలోని ప్రధాన ద్వారం వద్ద పద్మాదేవేందర్రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చి సెక్రెటరీ గెలెన్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్కే. శ్రీనివాస్, విజయలక్ష్మి, మాయ మల్లేశం, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, నాయకులు ఏనుగుల.రాజు,మహమ్మద్, లక్ష్మీనారాయణ, నర్సింలు, మోహన్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, రుక్మాచారి,అనుప్,బబ్లు, కిరణ్, చాంద్ పాషా, భువన్ తదితరులు పాల్గొన్నారు.












# శాంతియుతంగా క్రిస్మస్ వేడుకలు



## మెదక్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

**మెదక్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :**మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌లో పాస్టర్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శాంతి, సౌభ్రాతృత్వం, సమాజ హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడ్డాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభు యేసు క్రీస్తు ప్రేమ, త్యాగం, క్షమాభావం అనే మహోన్నత విలువలను ప్రపంచానికి అందించిన మహానుభావుడని తెలిపారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సేవ, సోదరభావం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆ ఆదర్శాలను ఆచరిస్తూ మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతియుత జీవనం సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం చర్చ్ ప్రాంగణంలో భక్తులతో సాదరంగా ముచ్చటించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భక్తులలో ఆనందం, ఉత్సాహాన్ని నింపిందన్నారు. చర్చి ప్రాంగణంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. వేడుకలలో భాగంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ కేక్ కట్ చేసి అధికారులకు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డియస్పిలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్, సీఐ లు, ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో అప్పుడు పతులు... ఇప్పుడు సతీమణుల కొలువులు





## ఈ ఎన్నికల్లో కలిసి వచ్చిన వారసత్వ సర్పంచులు







**మనోహరాబాద్, డిసెంబర్ 25 (సిరి న్యూస్):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో వారసత్వ రాజకీయం కొందరికి కలిసి వచ్చింది. అలాగే 2019లో జరిగిన ఎన్నికలలో సర్పంచులుగా పోటీ చేసి ఓడిపోయిన వారు తిరిగి ఇప్పుడు సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన వారున్నారు. అప్పుడు పంచాయతీలలో పతులు ఉప సర్పంచ్ లుగా, వార్డు మెంబర్లుగా బాధ్యతలు ఉండగా ఇప్పుడు జరిగిన ఎన్నికలలో వారి సతీమణులు సర్పంచిగా, వార్డు మెంబర్లుగా కొలువయ్యారు. మండలంలోని కాళ్ళకల్ గ్రామపంచాయతీలో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో బంటు శ్రీశైలం వార్డు సభ్యునిగా కొనసాగారు. ఈ ఎన్నికలలో అతని సతీమణి కవిత వార్డు సభ్యురాలిగా గెలుపొందారు. మరో వార్డు సభ్యుడు కాళిదాసన్ ఉప సర్పంచ్ గ కొనసాగి ఇన్చార్జి సర్పంచ్ గ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఎన్నికలలో అతని సతీమణి సృజన వార్డు సభ్యురాలుగా గెలుపొందారు. ఇదే గ్రామంలో వార్డు సభ్యురాలిగా ఉన్న లక్ష్మి కుమారుడు రాజశేఖర్ రెడ్డి ఈ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఉప సర్పంచ్ గా, అనంతరం ఎంపీటీసీగా కొనసాగిన పొట్టోళ్ల లత ఈ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయారు. చెట్ల గౌరారంలో ఇప్పటివరకు ఉపసర్పంచ్ గా ఉన్న శ్రీహరి గౌడ్ ఇప్పుడు అతని సతీమణి దివ్య సర్పంచిగా గెలుపొందారు. లింగారెడ్డి పేట గ్రామంలో ఇప్పుడు గెలుపొందిన సర్పంచ్ పెంట గౌడ్ సోదరుడు రాజా గౌడ్ సర్పంచ్ గా కొనసాగగా అనంతరం వరుసగా రెండు పర్యాయాలు ఆయన తల్లి సుగుణమ్మ సర్పంచ్ గా కొనసాగారు. ఈ ఎన్నికలలో ఈమె కుమారుడు పెంట గౌడ్ సర్పంచ్ గా గెలుపొందారు. ముప్పిరెడ్డి పల్లి గ్రామంలో 25 ఏళ్ల క్రితం వచ్చిన రిజర్వేషన్ ప్రకారం అప్పట్లో కందల సాయిలు సర్పంచ్ గా గెలుపొందారు. సరిగ్గా 25 ఏళ్ల తర్వాత వచ్చిన రిజర్వేషన్ ప్రకారం అతని కుమారుడు రాజనర్సింహ సర్పంచిగా గెలుపొందారు. కొండాపూర్ గ్రామంలో 2019లో నూకల రాము సర్పంచ్ గా పోటీ చేసి ఓటమిపాలై తిరిగి ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన రామిరెడ్డి ఈ ఎన్నికలలో వార్డు సభ్యునిగా గెలుపొంది తోటి వార్డు సభ్యుల మద్దతుతో ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. రామయపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ గా ఉన్న సత్యనారాయణ ఈ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. రంగయ్య పల్లి గ్రామంలో రెండు పర్యాయాలు సర్పంచ్ గా కొనసాగిన నాగభూషణం ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అప్పటి ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారికి, వారసత్వం రాజకీయాల వారికి, పతులకు బదులు సతీమణులకు ఈ ఎన్నికలు కలిసి వచ్చాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

# కేంద్రంపై ఉద్యమమే



- **మోదీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతంగా వ్యతిరేక విధానాలపై పోరాటం తప్పదు**
- **జనవరి 19న జిల్లా కేంద్రాల్లో కార్మిక, కర్షక మైత్రిపై సభలు**
- **డిసెంబర్ 31,జనవరి 1-4 తేదీల్లో విశాఖపట్నంలో సీఐటీయూ జాతీయ మహాసభలు**
- **సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 25(సిరి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతంగా వ్యతిరేక విధానాలపై ఉద్యమం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తెలిపారు.గురువారం సీఐటీయూ మెదక్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు వ్యసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా బాధ్యుల సంయుక్త సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి బాలమణి అధ్యక్షతన కేవల్ కిషన్ భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతంగా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం అనేక బిల్లులను పార్లమెంట్లో అమోదించుకోవడం జరుగుతుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలను నవంబర్ 21 నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈజీ అఫ్ డూయింగ్ బిజినెస్ కి ఆమోద ముద్ర వేయడం అంటే కార్మికులను బానిసలుగా మార్చ డానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2025 ను పార్లమెంట్లో ఆమోదనికి పెట్టినరాని దీనివలన విద్యుత్ సబ్సిడీ పొందే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఉపాది హామీ చట్టాన్ని నిరుగార్చి విబి జి రామ్ జి 2025 బిల్లును అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం ఉపాధి కూలీల పొట్టగొట్టేదిగా ఉంటుందని అన్నారు.బిల్లు రద్దు అయ్యే వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బీమా రంగంలో 100 శాతం ఎఫ్డిఐ లకు అనుమతికి అవకాశం కల్పిస్తూ సబ్కా బీమా సబీ రక్షా పేరుతో భీమా చట్టాల బిల్లు అమలు చేయడాన్ని అయన తీవ్రంగా ఖండించారు.న్యూక్లియార్ లాయబిలిటి బిల్లు తీసుకురావడం వలన పెట్టుబడిదారులకు ప్రయోజనం చేస్తుందని అన్నరు.విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పని చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశ వ్యాప్త ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంల ఆధ్వర్యంలో జనవరి నెలలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని అన్నారు.గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్మికులు,రైతులు,వ్యవసాయ కార్మికులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు.జిల్లా స్థాయిలో జీపు జాతలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జనవరి 19 నాడు జిల్లా కేంద్రాల్లో కార్మిక, కర్షక మైత్రి సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లిఖార్జున్, ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం కోశాధికారి కె నర్సమ్మ, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు సంతోష్, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె మల్లేష్, నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పారిశ్రామిక వాడలో.. గ్రంథాలయమేదీ?



పుస్తక పఠనం వలన ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల అభ్యసించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని పెద్దలు చెప్తుతుంటారు. అసలు పట్టణాలలో గ్రంథాలయాలు లేకపోతే వారి పరిస్థితి ఏమిటి ? ఈ అవకాశం వారికి లేకుండా పోతుందా. గుమ్మడిదల మండలం పారిశ్రామిక వాడ ప్రాంతంగా అభివృద్ధి చెందినప్పటికీ ఈ ప్రాంతంలో గ్రంథాలయమును ఏర్పాటు చేయలేకపోయారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో గుమ్మడిదలలో **20** సంవత్సరాల క్రితం గ్రంథాలయం ఉండేది. వ్యవసాయ విస్తీర్ణ అధికారి నివాసంలో గ్రంథాలయాన్ని గత కొన్ని రోజులు నిర్వహించారు. గ్రంథాలయ నిర్వహణ గ్రామ పంచాయితీల బాధ్యత అయినప్పటికీ వాటిని పట్టించుకునే వాళ్లే కరువైనారు. ప్రతి ఏటా గ్రంథాలయ సెస్ రూపంలో ఇంటి పన్నులో కలిపి వసూలు చేసేవారు. ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంగా మారినప్పటికీ గుమ్మడిదల మండల కేంద్రంగా అయినప్పటికీ పారిశ్రామిక వాడ ప్రాంతంగా అభివృద్ధి చెందినప్పటికీ ఈ ప్రాంతంలో గ్రంథాలయం ఏర్పాటు చేయలేకపోతున్నారు. గుమ్మడిదల మండల కేంద్రం ఏర్పాటు అయ్యి ఐదు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, మున్సిపాలిటీ కేంద్రంగా మారి సంవత్సర కాలం వరకు వస్తున్నప్పటికీ పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందినప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ ఇక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయలేకపోయినారు.

(సిరి న్యూస్, గుమ్మడిదల)

- గ్రంథాలయ ఏర్పాటుకు నాయకులు చొరవ చూపేనా
- గ్రంథాలయ రూపంలో సెస్ వసూలు చేయడమే తప్ప ఏర్పాట్లు లేదు
- గ్రంథాలయ సంస్థ చైర్మన్ మండలం పై దృష్టి సారించేనా
- సీజీఆర్ ట్రస్ట్ పై యువకుల ఆశలు

## పరిశ్రమల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేయచ్చు

గుమ్మడిదల మండలం పారిశ్రామికవాడ ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతంలో ఎన్నో రకాల పరిశ్రమలు ఉన్నప్పటికీ విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే విజ్ఞాన భాండాగారమైన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తే ఎంతోమందికి విజ్ఞానాన్ని పంచిన వాళ్ళు అవుతారు. పరిశ్రమలు ఏదో ఒక రూపంగా డబ్బులను ఖర్చు చేస్తున్నప్పటికీ గ్రంథాలయాలు ఏర్పాటు చేయలేకపోతున్నారు. పరిశ్రమల యజమాన్యాలు గానీ ఎవరైనా దాతలు గాని గ్రంథాలయమును ఏర్పాటు చేస్తే ఎంతోమందికి ఎన్నో రకాల విజ్ఞానాన్ని అందించిన వాళ్ళు అవుతారు. గ్రంథాలయంలో సమృద్ధిలో పుస్తకాలను నెల కొల్పినట్లైతే ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే వారికి ఆర్థికంగా ఆదుకున్న వాళ్ళు అవుతారు. అదేవిధంగా గ్రంథాలయం నడిపే లైబ్రేరియనుకు ఉపాధి కల్పించిన వారువుతారు.

## మండల కేంద్రం గుమ్మడిదలలో ఏర్పాటు చేయండి

మండల కేంద్రమైన గుమ్మడిదల అన్ని గ్రామాలకు సమపాల దూరంలో ఉన్నందున గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ మధ్యకాలంలో గ్రంథాలయాల వలన పై చదువుల నిమిత్తం పుస్తకాలు కొని చదవలేని పరిస్థితి ఉన్నందున గ్రంథాలయాలు వారికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారు వాపోతున్నారు. సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మా మండలం పై దృష్టి సారించి గ్రంథాలయమును ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సిజిఆర్ ట్రస్ట్ పై నిరుద్యోగుల ఆశలు

గుమ్మడిదల పరిసర ప్రాంతాలలో ఎన్నో రకాల స్వచ్ఛంద కార్యక్రమాల పేరుతో పనులు చేపడుతున్న సిజిఆర్ ట్రస్ట్ పై నిరుద్యోగులు గ్రంథాలయం ఏర్పాటుపై ఆశలు పెట్టుకున్నారు.

సిజిఆర్ ట్రస్ట్ ద్వారా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ గ్రంథాల యం ఏర్పాటుపై దృష్టి పెట్టి ఎంతోమంది పై చదువుల కోసం విద్యనిభ్యసించే యువకులకు గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లయితే వారికి ఆర్థికంగా సహాయపడిన సంస్థగా ఉంటుందని పలువురు యువకులు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న తరుణంలో పుస్తకాలను కొని చదవలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులకు ఈ గ్రంథాలయం ఏర్పాటు జరిగితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు కోరారు. ఆలయాల నిర్మాణానికి, క్రీడోత్సవాలకు, బోర్లు వంటి పనులకు లక్షల డబ్బులు ఖర్చు పెట్టి ఏర్పాటు చేస్తున్నప్పటికీ విద్య కోసం గ్రంథాలయం ఏర్పాటు చేస్తే ఎంతోమందికి విజ్ఞానాన్ని పంచిన సంస్థగా మారుతుంది.





# నారు దశ.. జాగ్రత్తలే రక్ష



జింక్ లోపం



ఇనుప ధాతు లోపం

**దేశం సుభిక్షంగా ఉండాలంటే రైతు సుభిక్షంగా ఉండాలని అంటారు. మానవాళికి అన్నం పెట్టే రైతు ఆరుగాలం కష్టపడి పండించే ఆహార ధాన్యాలను కొన్ని సార్లు ప్రకృతి ప్రకోపం, కొన్ని సార్లు చీడ పురుగుల దాడికి గురైనా, మొక్కవోని ధైర్యం, సాహసం, ప్రయత్నాలతో రైతులు తమ పంటలను కాపాడుకుంటారు. కొన్ని వైపరీత్యాలకు మనం నివారించ లేక పోయినా, కొన్నింటిని కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ నివారించవచ్చు. డిసెంబర్ 23 న రైతు దినోత్సవం సందర్భంగా మా సిరి న్యూస్ నార్సింగి మండల రిపోర్టర్ సలీం షేక్ మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ తో అన్నదాత ల వరి పంటల సస్య రక్షణ, నష్ట నివారణ పై చర్చించిన సందర్భంగా వరి రైతులకు పలు సూచనలు చేశారు. అవి మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ మాటలలో విస్తారంగా తెలుసుకుందాం.**

**నార్సింగి, సిరి న్యూస్**

## నారు రక్షణ

ఈ యాసంగి లో చలి నుండి నారు ను కాపాడుకోవడానికి నారుమడి కి ఇరువైపులా కర్రలు పెట్టుకొని పై నుండి టార్పలిన్ కవర్ తో కప్పు కోవాలి లేదా రాత్రి వేళలో నీరు పెట్టి ఉదయం తీసివేసి మరలా నీరు పెట్టు కోవాలి. దానివల్ల నారు తొందరగా పెరుగుతుంది. నారు పోశాక 15 రోజుల వయసు అప్పుడు లేదా నాటు వేసే 10 రోజుల ముందు కార్బోఫురాన్ 3 G గుళికలు 500 గ్రా లు 1 ఎకరా కు సరిపడా నారు మడికి వేసుకోవాలి. దీని వలన మొక్కల లో రోగ నిరోధక శక్తి పెరిగి నాటు వేసిన 22-30 రోజుల వరకు ఎటువంటి పురుగు, తెగులు రాకుండా కాపాడుకోవచ్చు.

## ప్రధాన పొలం తయారీ

రెండు సార్లు పొడి దుక్కి నీరు పెట్టకుండా దున్నడం చేసి తరువాత బాగా నీరు పెట్టి రెండు సార్లు దమ్ము చేసుకోవాలి. గోర్రు తో పొలం సమానంగా ఉండేలా చేసుకోవాలి. ఎక్కువ లోతుగా ఫుల్ కేజీ వీల్స్ తో దున్నడం వలన చౌడు కరిగి పైకి వస్తుంది. దీని వల్ల నాటు వేశాక ఎర్ర బడడం, చనిపోవడం జరుగుతుంది. లోతుగా దున్న కుండా రోటోవేటర్ తో చేసుకోవాలి. గడ్డిని సరిగా మురుగనివ్వకుండా దమ్ము చేసి నాటు వేసుకుంటే మొక్క చనిపోతుంది. 25-30 రోజులు వయసున్న నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. నాట్లు వేసుకునే సమయంలో ప్రతి 2 మీటర్ల కు 20 సె మీ లకు కాలి బాటలు తీసుకోవాలి. ఇలా చేసుకోవడం వల్ల గాలి వెలుతురు బాగా వచ్చి పురుగు, తెగులు ఉధృతి తక్కువగా ఉంటుంది.

## ఎరువుల యాజమాన్యం

**చివరి దమ్ములో నాటు వేసుకునే రోజు** ఎకరాకు 50 కేజీ లా డీ.ఏ.పి, 13-15 కేజీ ల యూరియా, 20 కేజీ ల ఎం.ఓ.పీ వేసుకోవాలి. చిరు పొట్ట దశలో ఎకరా కు 30 కేజీ ల యూరియా తో పాటు 20 కేజీ ల ఎం.ఓ.పీ. వేసుకోవాలి. జింక్ లోపం ఎక్కువగా యాసంగి లో కనిపిస్తుంది. కాబట్టి 20 కేజీ ల జింక్ సల్ఫేట్ రెండవ దమ్ములో వేసుకోవాలి లేదా చిలేటెడ్ జింక్ 2 గ్రా 30 రోజుల లోపు, వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. ఇక్కడ రైతులు ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే జింక్ సల్ఫేట్ ను భాస్వరం ఎరువుల తో కలిపి వేసుకోకూడదు.

## కలుపు యాజమాన్యం

నాటిన 3-5 రోజుల లోపు ఎకరా కు 20 కేజీ ల ఇసుక లో 600 మి.లీ ప్రిటాలాక్లోర్ కలిపి పొలంలో చల్లుకోవాలి. నాటిన 13-18 రోజుల గడ్డి 2-3 ఆకుల వయసులో పొలం లో 100 మి.లీ బిస్పైరిబ్యాక్ సోడియం లేదా 800 మి.లీ పెనాక్సిలం తో పాటు సాహెలో పాస్ బ్యూటైల్ లేదా 80 గ్రా. ట్రైఫోమిన్ తో పాటు ఇతక్స్ సల్ఫ్యూరాన్ వేసుకోవాలి.

## నీటి యాజమాన్యం

దమ్ము చేసేటప్పుడు ఎక్కువగా నీరు పెట్టి దమ్ము చేసుకోవాలి

3 సె.మీ చిరు పొట్ట దశ వరకు చిరు పొట్ట దశ తర్వాత 5 సె.మీ నీరు పెట్టుకోవాలి. యాసంగి లో మొక్కల సాంద్రత అతి ముఖ్యమైనవి.

## వరి – ఇనుప ధాతు లోపం, లక్షణాలు

చలి ఎక్కువగా ఉన్నప్పుడు ఐరన్ (ఇనుప ధాతు) లోపం కనిపిస్తుంది. ఇనుప ధాతు లోపం వలన లేత చిగురాకులు తెల్లగా మారి, ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఆకులు నిర్జీవం అవుతాయి. నారు ఎత్తు పెరగదు. నారుమళ్ళ లో, మెట్ట వరిలో ఈ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అన్నభేది 2 నుండి 5గ్రా మరియు నిమ్మ ఉప్పు 0.5 నుండి 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వరి – జింక్ లోపం, లక్షణాలు

చలి ఎక్కువగా ఉన్నప్పుడు జింక్ లోపం కనిపిస్తుంది.ముదురు ఆకు చివర్లలో, మధ్య ఈనెకు ఇరుప్రక్కల తుప్పు లేక ఇటుక రంగు మచ్చలు కనబడతాయి. క్రమేపి ఆకు మొత్తం వ్యాపిస్తాయి. ఆకులు చిన్నవిగా, పెళుసుగా ఉండి వంచ గానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి.మొక్కలు గిడసబారతాయి. నత్రజని ఎరువులు వేసినప్పటికీ నారుమడి పచ్చ బడదు. దీని నివారణ కోసం జింక్ సల్ఫేట్ 2 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



# ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శప్రాయం



- భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని మతాలు సమానం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు వద్ల నవీన్ కుమార్

**చేగుంట డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** ఏసుప్రభు జీవితం ప్రపంచంలోనే అందరికీ ఆదర్శప్రాయమని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని మతాలకు సమానంగా చూడడం జరుగుతుందనీ చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. గురువారం చేగుంట మండల పొలంపల్లి గ్రామం లోని చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రాజశేఖర్ తో పాటు కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాస్టర్ రాజశేఖర్ కు వడ్ల నవీన్ కుమార్ శాల్వతో సన్మానం చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు , ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని హిందూ, ముస్లిం,క్రిస్టియన్,సిక్కు,వంటి ఎలాంటి మత విద్వాషాలు లేవని, అన్ని మతాలు సమానమని, భారతదేశం అందుకు ఆదర్శ మని వారు పేర్కొన్నారు. ఏసుప్రభు ప్రపంచ దేశాలకే ఆయన జీవితం ఆదర్శమనారు. మానవాళిలో ఆనందం నింపిన ఏసుప్రభు పండగ సందర్భంగా ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ఏసుప్రభు ఆశీర్వాదం అందరిపై ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, బాల రెడ్డి, కాషాబోయిన శ్రీనివాస్, ప్రకాష్, శ్రీనివాస్ చర్చి కమిటీ సభ్యులు కుమ్మరి లాజర్, కొండి జోసెఫ్, పీటర్, ఆకుల నరేష్, బాలయ్య, ఇస్సాక్, రమేష్, పీటర్, పౌల్, గోపి, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు ఆయుత చండీయాగం యజ్ఞం కార్యక్రమాలు



**తూప్రాన్ డిసెంబర్ 25 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో జరుగుతున్నటు వంటి అయుత చండీయాగంలో భాగంగా గురువారం రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారి మహాపూజ ఆవాహిత స్థాపిత దేవతా పూజలు మూల మంత్ర శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ రుద్ర చండీ హవనాలు నిర్వహించడం జరిగింది ఈ రోజు కార్యక్రమంలో శ్రీ పుష్పగిరి శంకరాచార్య జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీమదభినవోద్ధండ విద్యా శంకర భారతీ మహాస్వామి వారు పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు మధ్యాహ్నం చిన్నారులు మానశ్రీ వైష్ణవిలచే నృత్య ప్రదర్శన శ్రీమతి కొరిడె హరిణాపవన్ గారిచే గేయరామాయణం హరికథా గానం శ్రీ వీర ప్రతాప మారుతీ భజన మండలి యాదగిరి గుట్ట వారిచే నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ప్రదోష పూజ మహామంత్ర పుష్పం మంగళ నీరాజనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ రోజు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు యజ్ఞయాగంలో 50 కి పైగా జంటలు కార్యక్రమాలు నిర్వహించారు ముఖ్యంగా మహిళా భక్తులు భారీ సంఖ్యలో కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ అష్టావధాని బ్రహ్మశ్రీ ముత్యంపేట గౌరీశంకర శర్మ గారు రచించిన శ్రీ లలితా పరమేశ్వరీ స్తోత్రం శ్రీ లలితా ప్రపత్తిలను పుష్పగిరి జగద్గురువులు ఆవిష్కరించారు అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులాభారం తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలు వెంకటాపూర్ గ్రామ ప్రజలు భక్తులు యువకులు తూప్రాన్ పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల వారు పట్టణ పరిధి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపాకటాక్షం ఆశీర్వచనాలు పొంది భక్తులు సుఖ శాంతులతో ఉండాలని ఆయుష్ ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వెంకటాపూర్ గ్రామస్తులు మరియు దాతల సహాయ సహకారాలతో సాగుతున్నాయని గుడి ప్రధాన పూజారి రవీంద్ర శర్మ పంతులు ఆశీర్వదించారు గుడి వద్ద భక్తుల రద్దీ భారీగా పెరగడంతో తూప్రాన్ పోలీసు వారు నాలుగు రోజుల నుండి వారి సహాయ సహకారాలు అందిస్తున్నారని ట్రాఫిక్ నివారించడంలో ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని అదేవిధంగా వెంకటాపూర్ గ్రామ యువకులు వాలంటరీ సేవలందిస్తున్నారని అమ్మవారి కృపా కటాక్షం గ్రామ ప్రజలకు భక్తులకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు




తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.. ప్రపంచ వ్యాప్తంగా ప్రేమ శాంతి సంతోషాలకు చిహ్నంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను గీతా స్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు రంగుల కాగితాలు నక్షత్రాలతో అందంగా అలంకరించిన వేదికపై చిన్నారుల మేరీమాత శశాంతాక్లాజ్ వేషధారణలు ఆకట్టుకున్నాయి పలు నృత్యాలతో అలరించి ఆనందింపజేసిన చిన్నారులు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ యేసు ప్రభువును ప్రజలు లోక రక్షకుడిగా భావిస్తారని ప్రేమ శాంతి సందేశాల్ని లోకానికి క్రీస్తు అందజేశారని అదేవిధంగా చిన్నారులకు మన దేశ భాష సంస్కృతిక కార్యక్రమాలలో ఎ సందర్భంలో ఏ కార్యక్రమం ఉంటది ఏ పండుగను ఎలా జరుపుకుంటారని తెలియజేయడంలో గీతా స్కూల్ యజమాన్యం ప్రతి పండగ కార్యక్రమం చిన్నారులచే నిర్వహిస్తున్నామని చిన్నారులకు మేధస్శక్తి పెరిగే అవకాశం ఉంటుందని ఉత్సాహంగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పి ఉష పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. **తూప్రాన్ (సిరి న్యూస్) :**

# కేవల్ కిషన్ జాతరను విజయవంతం చేయాలి



**చేగుంట డిసెంబర్ 25 ,సిరి న్యూస్) :** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో 26న నిర్వహించనున్న కామ్రేడ్ కేబుల్ కిషన్ ముదిరాజ్ జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దమ్మి గారి కనకయ్య చేగుంటలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తూ అన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ భూసాముల, గుండెలలో దడ పుట్టించి, రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ అని కొనియాడారు, ఆయన సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కేవలం కిషన్ జాతర నిర్వహణకు 5 లక్షల కేటాయించడం అభినందనీయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాలకృష్ణ, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,చేగుంట మండల అధ్యక్షులు కాశ బోయిన పెద్ద భాస్కర్, యూత్ అధ్యక్షులు పుల్లబోయిన రవి, సోమ సత్యనారాయణ, తలారి షాదుల్లా, చేగుంట పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సోమ వెంకట్, సోమ భూములు, కాశబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు



**శివ్వంపేట, డిసెంబర్ 25 (సిరి న్యూస్):** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం రోజు గూడూరు శ్రీ గురు పీఠంలో సాయిబాబాకు షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించడం జరిగినది. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించడం జరిగినది.ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకు ట్రస్ట్ తరుపున గూడూరు శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మండలంలోని ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను శ్రీ గురు పీఠం తరపున సన్మానించడం జరిగింది..

# వాజ్ పేయి సేవలు చిరస్మరణీయం



**పెద్ద శంకరంపేట్.. డిసెంబర్ 25 సిరి న్యూస్) :** మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పాయ్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్ పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. గురువారం మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారి వాజ్పేయి జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరం పేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి మాజీ దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ ఎంతగానో కృషి చేశారన్నారు. దేశ పటిష్టతకు పునాది వేయడంతో పాటు అన్ని రంగాల్లో భారతదేశంలో అభివృద్ధి చెందడానికి కృషి చేశారన్నారు. దేశానికి సుపరిపాలనను అందించాలని ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రధానమంత్రి గ్రామీణ శాఖ యోజన. స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా ఎన్నో జాతీయ రహదారులను నిర్మించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ. సుకుమార్. సాయి. సురేష్ సుధాకర్ బాగయ్య అంజయ్య వెంకయ్య అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 4న పటాన్‌చెరులో ఆల్ ఇండియా

# బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు



- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు , డిసెంబర్ 25, (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణం లోని మైత్రి మైదానం వేదికగా జనవరి 4 వ తేదీన జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి తరం యువతను ప్రోత్సహించేలా ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో వ్యాయామంపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో మొట్ట మొదటిసారి జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఉపేందర్, లియకత్, పృథ్వీరాజ్, శివారెడ్డి, వెంకటేష్, నిర్వాహకులు షకీల్, ఒమర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండగ సంబరాల్లో పాల్గొన్న చౌటాకూర్ గ్రామ సర్పంచ్



**చౌటాకూర్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :**చౌటకుర్ మండల్ చౌటాకుర్ గ్రామంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చర్చి ఆవరణలో నిర్వహించిన కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా పర్కల రామ్ రెడ్డి హాజరయ్యారు. ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషంగా భావించారు. క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడు, ఆయన అందరి ఆరాధనలు అందే విధంగా సాటి మనుషుల ప్రేమ, కరుణ, దయ, సాహసం, అన్నివర్గాల ప్రజలు ఐక్యతతో పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండగ సారాంశం అని ఆయన పేర్కొన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా కేక్ కట్ చేసి చర్చి పాస్టర్ రవికుమార్ సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి కీ శాలువాతో సన్మానించాడు , ఆయన తోపాటు వచ్చిన కార్యకర్తల కూడా శాలువాలతో పాస్టర్ రవికుమార్ సన్మానించాడు, చర్చిలో ఉన్న క్రిస్టియన్ సోదరులకు, సోదరీ మణులకు పాస్టర్ రవికుమార్ కి క్రిస్మస్ శుభాకాంక్షలు అని సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రవికుమార్ ,గ్రామ సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి, నాయకులు , గ్రామ ప్రజలు ,క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు..

# హైమాస్ లైట్లు ఏర్పాటు



**హత్నూర , డిసెంబర్ 25,(సిరి న్యూస్) :** హత్నూర మండలంలోని దౌల్తాబాద్, దౌలాపూర్ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామ కీలక చర్యలు చేపట్టారు. సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు యాదవ్ దౌల్తాబాద్, దౌలాపూర్ గ్రామంలో, ముస్లిం స్మశాన వాటికలో హైమాస్ (హేమస్) లైట్లు ఏర్పాటు చేశారు. స్మశాన వాటికలు రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహించుకునే సమయంలో వెలుతురు సమస్యలు తొలగి, గ్రామ ప్రజలకు సౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ముస్లిం స్మశాన వాటికలో, గ్రామంలో వెలుతురు ఏర్పాటుతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాభివృద్ధి పనులు కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడంతో స్మశాన వాటిక పరిసరాలు సురక్షితంగా మారాయని, ఇది సామాజిక సమానత్వానికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ చర్యపై ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్,సాజిద్ అలీ,కిషోర్,కిషన్ గౌడ్, అతీక్ ఖాన్, అల్తాఫ్ పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకలు



**కోహిర్ డిసెంబర్ 25 (సిరి న్యూస్) :**కోహిర్ మండల్ సజ్జపూర్ గ్రామంలో నాయకులు ఎన్నికల ప్పుడే పోటీ ఉండాలి. తర్వాత మనమంతా ఒకటే అని చాటి చెప్పాలి. అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సర్పంచ్ కుమారుడు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,స్థానిక ప్రజలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్



**గుమ్మడిదల, డిసెంబర్ 25 (సిరి న్యూస్) :**క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పారిశ్రామిక వాడలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం జీసస్ పుట్టినరోజు సందర్భంగా జరుపుకొని క్రిస్మస్ పర్వదినం ను క్రిస్టియన్స్ సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఉదయం నుండి గ్రామాలలో పండుగ వాతావరణం ఏర్పడింది. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం ప్రత్యేక ప్రార్ధన మందిరాలను ప్రారంభించిన అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాకుండా స్థానికంగా ఉన్న నాయకులు చర్చిల వద్దకు పోయి కేక్ లను కట్ చేసి పండుగ శుభాకాంక్షలు వారికి తెలియజేశారు. గుమ్మడిదల లోనే చచ్చి వద్ద పాస్టర్ దినకర్, పాస్టర్ మత్యా కొట్టి ప్రత్యేక ప్రార్ధనలతో పాటు భజన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా అన్నారం, కానుకుంట గ్రామాలలో క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు.

## కరుణామయుడు ఏసుక్రీస్తు

- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, డిసెంబర్ 25, (సిరి న్యూస్) :**కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మెథడిస్ట్ చర్చ్, పెంతెకోస్తూ చర్చిలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతి దూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభది నం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవ చింతన అలవాటు చేసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, షకీల్, ఆయా చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

# సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో సన్మానం





**జహీరాబాద్ డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** కోహీర్ మండల్ దిగ్వాల్ 2025 గ్రామ పంచాయతీ ఎలక్షన్ లో గెలిపొందిన సర్పంచ్ బి. చరణ్ కుమార్ మరియు వార్డు మెంబెర్స్ రాములు, యాదగిరి, మహేష్, శివ గార్లను సమతా సైనిక్ దళ్ (నాగపూర్ అనుబంధం ) జహీరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జహీరాబాద్ అంబేద్కర్ భవన్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. గ్రామ పంచాయతీ ఎలక్షన్ లో గెలుపొందిన సర్పంచ్ వార్డు మెంబెర్స్ తమ తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించి, బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలి అని తెలియజేస్తూ, అలాగే భవిష్యత్ లో రాజకీయాలలో ఉన్నత స్థానంలో వెళ్ళాలి అని సమతా సైనిక్ దళ్ (నాగపూర్ అనుబంధం) సంస్థ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ రాములు హుగ్గెల్లి పేర్కొన్నారు. సర్పంచ్ గా గెలుపొందిన చరణ్ కుమార్ తమ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. అలాగే సామాజిక బాధ్యత గా సమాజ అభివృద్ధి కీ తన వంతు కృషిచేస్తాను అని తెలిపారు. సమతా సైనిక్ దళ్ సైనికులు వివిధ గ్రామాల ప్రజల యువకులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయం



**టేక్మాల్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మండల్, టేక్మాల్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శాంతి, కరుణ, క్షమాగుణం, సోదర భావం, ప్రేమ, శాంతి సందేశాన్ని అందరికీ గుర్తు చేస్తుందని సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని ఆయన చూపిన మార్గంలో ప్రయాణిస్తూ ప్రతి ఒక్కరు ప్రేమ, జాలి, దయ గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ పద్మారావు, టేక్మాల్ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, ఉప సర్పంచ్ శంకరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్, కాంగ్రెస్ నాయకులు మణి కిషన్, అశీలి, సాగర్, పాపయ్య, భక్తుల కిషోర్, సోలాపురం రాజు, సాయి శేషు, చింత శివ, గుమ్మడి దేవేందర్, చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

- మానవాళికి క్రీస్తు శాంతి సందేశం స్ఫూర్తిదాయకం
- ఘనంగా కిస్మస్ వేడుకలు
- ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అక్సాన్ పల్లి సర్పంచ్



**అందోల్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :** అందోల్ మండలంలోని ఆక్సన్ పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మధుమతి వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుమతి వర్మ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రేమ, సోదర భావం, శాంతి సందేశాన్ని అందరికీ గుర్తు చేస్తుందన్నారు. చర్చిలో సర్పంచ్ మధుమతి వర్మ దంపతులకు శాలువతో క్రిస్టియన్ సోదరులు సన్మానించారు .అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండగ సారాంశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్సన్ పల్లి మధుమతి వర్మ క్రిస్టియన్ సోదరులు , తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఈలో సిరువోరు వాహినికి పీహెచ్ డీ



**పటాన్ చెరు, డిసెంబర్ 25, (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని సిరువోరు వాహిని డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డీప్ న్యూరల్ నెట్ వర్క్ ఉపయోగించి క్లౌడ్ కంప్యూటింగ్ లో ఆప్టిమైజ్డ్ షెడ్యూలింగ్ కోసం ఇంటెలిజెంట్ లోడ్ బ్యాలెన్సింగ్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.పెద్ద యెత్తున క్లౌడ్ వాతావరణంలో డైనమిక్ పనిభారాలను నిర్వహించడంలో కీలకమైన సవాళ్లను ఈ అధ్యయనం ద్వారా డాక్టర్ వాహిని పరిష్కరించినట్టు తెలిపారు. డీప్ లెర్నింగ్, రీఇన్ఫోర్స్మెంట్ పద్ధతులను ఉపయోగించి మూడు స్థాయిల తెలివైన లోడ్ బ్యాలెన్సింగ్ ఫ్రేమ్ వర్కును ప్రతిపాదించడం ద్వారా, పనిభార అంచనా, వనరుల వినియోగం, శక్తి సామర్థ్యం, సేవ యొక్క నాణ్యతను పెంచుతుందని వివరించారు. క్లౌడ్ సిమ్ ని ఉపయోగించే విస్తృతమైన అనుకరణలు ప్రతిస్పందన సమయం, శక్తి వినియోగం పనిభారంలో ఇప్పటికే ఉన్న విధానాల కంటే గణనీయమైన మెరుగుదలలను ప్రదర్శిస్తాయన్నారు. డాక్టర్ వాహిని సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు పేర్కొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ వాసరి మల్లేశం



**అందోల్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :** అందోల్ మండలంలోని సాయిబాన్ పేట గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ వాసరి మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసరి మల్లేశం మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రేమ, సోదర భావం, శాంతి సందేశాన్ని అందరికీ గుర్తు చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండగ సారాంశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్ ఏలీయా ,సర్పంచ్ వాసరీ మల్లేశం, ఉప సర్పంచ్ జెల్ల దుర్గమ్మ సాయిలు, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జెల్ల పోచయ్య, ఊరడి జనార్ధన్, కాశి రాందాస్, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మాడపు సురేష్, మాజీ సర్పంచ్ నర్సమ్మ, ఊరడి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి జయంతి





**అమీన్ పూర్, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి శత జయంతి ఉత్సవాల్ల సందర్భంగా బీరంగూడ పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ హాజరయ్యి మాజీ ప్రధాని వాజపాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా వాజపేయ్ చేసిన ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని తెలిపారు. ప్రధానిగ వాజపేయి గ్రామాల్లో రోడ్లు వేయడానికి ప్రధాని గ్రామ సడక్ యోజన, ప్రజల దాహార్తి తీర్చడానికి స్వజలదార పతకం, నిరుపేదలకు ఆహారం అందించేందుకు అంత్యోదయ పతకం, అమలు చేసి ఎంతో అభివృద్ధిని ప్రజలకు అంకితం చేశారాణి అలాంటి మహానుభావునికి సదా రుణపడి ఉండి ఘనమైన నివాళులు అర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, కార్యదర్శి రఘు పటేల్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తులసి, రమాదేవి, సునీత, పాండురంగరావ్, మహందర్, ప్రభాకర్, మొదలగు వారు పాల్గొన్నారు

# తలనొప్పి మైగ్రేన్ సమస్యలు నస్య కర్మతో పరిష్కారం






**మనోహరాబాద్, డిసెంబర్ 25. సిరి న్యూస్) :** తీవ్రమైన తలనొప్పి, మైగ్రేన్ సమస్య ఉన్నవారు, తరచూ తుమ్ములు, జలుబుతో బాధపడేవారు నిద్రలేమి లేదా మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారు వాళ్ల కోసం ఆయుర్వేదంలో అణు తైలం ఎలా వాడాలో డాక్టర్. శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సలహాలు. ఆయుర్వేదంలో అణు తైలం అనేది చాలా శక్తివంతమైన మరియు ప్రాచుర్యం పొందిన నస్య ఔషధం. ఇది ప్రధానంగా 'ఊర్ధ్వ జత్రుగత' వ్యాధులకు (గొంతు పైన ఉండే భాగాలు - తల, కళ్ళు, ముక్కు, చెవులు) చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు.

**ముక్కు సమస్యలు :**

దీర్ఘకాలిక జలుబు రైనిటిస్, ముక్కు దిబ్బడ తగ్గడానికి సహాయపడుతుంది.నాడీ వ్యవస్థ: మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది.

**జ్ఞానేంద్రియాలు :** కంటి చూపును మెరుగుపరచడంలో, వినికిడి లోపాలను నివారించడంలో తోడ్పడుతుంది. జుట్టు సంరక్షణ: అకాల నెరపు మరియు జుట్టు రాలడాన్ని అరికడుతుంది.

**నొప్పులు:** పార్శ్వనొప్పి తలనొప్పి, మెడ నొప్పులు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

**ఎలా వాడాలి?**

అణు తైలాన్ని ముక్కు రంధ్రాలలో వేసే పద్ధతిని 'నస్య కర్మ' అంటారు:

సమయం: ఉదయం నిద్రలేవగానే లేదా స్నానానికి ముందు వాడటం ఉత్తమం.

పద్ధతి: వెల్లకిలా పడుకుని, తల కొంచెం వెనక్కి వాల్చాలి.

మోతాదు : ప్రతి ముక్కు రంధ్రంలో 2 నుండి 3 చుక్కలు వేయాలి.

తర్వాత : చుక్కలు వేసిన తర్వాత గట్టిగా పీల్చాలి. ఆ నూనె గొంతులోకి వస్తుంది, దానిని బయటకి ఉమ్మివేయాలి (మింగకూడదు). అనంతరం గోరువెచ్చని నీటితో పుక్కిలించాలి.

అణు తైలాన్ని ముక్కులో వేసుకున్నప్పుడు అది గొంతులోకి వస్తే, ఆ కఫాన్ని ఖచ్చితంగా బయటకి ఉమ్మివేయాలి. లోపలికి మింగితే కడుపులో అసౌకర్యంగా అనిపించవచ్చు

ముఖ్యమైన జాగ్రత్తలు & డాక్టర్ శ్రీనివాస్ సలహాలు...

అణు తైలం వాడేటప్పుడు ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి:

జ్వరం: జ్వరం ఉన్నప్పుడు, అజీర్తిగా ఉన్నప్పుడు లేదా వర్షంలో తడిసిన వెంటనే దీనిని వాడకూడదు.

వయస్సు: సాధారణంగా 7 ఏళ్ల లోపు పిల్లలకు మరియు చాలా వృద్ధులకు డాక్టర్ సలహా లేకుండా వేయకూడదు.

చికాకు : నూనె వేసినప్పుడు కొద్దిగా మంటగా లేదా తుమ్ములు రావచ్చు, అది సాధారణమే. కానీ తీవ్రమైన ఇబ్బంది ఉంటే వెంటనే ఆపివేయాలి.

గర్భవతులు : గర్భిణీ స్త్రీలు దగ్గర్లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుని సంప్రదించిన తర్వాతే వాడాలి.

# ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య



**చేగుంట డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** చేగుంట మండల ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన బేధరమైన హరిబాబు (39) ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్థాపం చెంది బుధవారం రాత్రి 10 గంటలకు తన ఇంట్లో దూలానికి తువాలతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, ఇట్టి విషయములో మృతిని భార్య బెదరమైన లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి తెలపారు.

# శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**నిజాంపేట, డిసెంబరు 25(సిరి న్యూస్) :** ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలధారులు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ఆవరణలో గురువారం రోజున గురు స్వాములు కృష్ణమూర్తి, రామచంద్రం ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణలో కఠిన నియమాలను పాటిస్తూ 41 రోజుల పాటు మండల దీక్ష చేసి స్వాములు ఇరుముడి కట్టి స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషతో భజనలు చేస్తూ శబరి యాత్రకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం

# వెంకటాపూర్ వారి ఆహ్వానం



**తూప్రాన్ డిసెంబర్ 25 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కొలిసి మొక్కుతే కోరికలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవంగా అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు పవిత్ర వైకుంఠ ఏకాదశి ఈనెల 30వ తారీకు మంగళవారం రోజు తెల్లవారి జామున 5 గంటలకు పుష్యమాసము ఉత్తర ద్వారా దివ్యదర్శన భాగ్యము పొందగలరని అశేష భక్తజనం హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కృపాకటాక్షానికి ఆసీనులు కావాలని వెంకటాపూర్ గ్రామ ప్రజలు యువకులు సాయ సహకారాలు అందించాలని స్వామివారి పూజా అనంతరం తీర్థ ప్రసాదాలు అన్న వితరణ కార్యక్రమాలు ఉంటాయని వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్వాహకులు నాగరాజు బాబా తెలిపారు.



తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ సహాయ సహకారాలతో గురువారం రోజు నాడు కుమ్మరి హేమలత కుమారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది వెంకట్ గౌడ్ మాట్లాడుతూ నా గ్రామ ప్రజల కోసం అనునిత్యం ప్రజల కోసం పాటుపడతానని ఎ సమయంలోనైనా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని వారితో కష్టసుఖాలలో ఎల్లవేళలా తోడుగా ఉంటానని ప్రజలకు ఎలాంటి సాయంకారాలు కావాలన్నా అనునిత్యం అండదండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో లంబ యాదగిరి లంబ మల్లేష్ మట్టెల కుమార్ లంబ దుర్గాపతి లంబ బిక్షపతి వెంకటేష్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.. **తూప్రాన్ డిసెంబర్ 25 సిరి న్యూస్) :**

# డ్రగ్స్ భూతాన్ని తరిమికొడుదాం






**మెదక్ డిసెంబర్ 25 (సిరిన్యూస్) :**<శాంతా క్లాస్ వేషధారణలో గంజాయి డ్రగ్స్ పై వినూత్న అవగాహన కార్యక్రమానికి పునుకున్నాడు ఒక పాధ్యాయుడు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గల ఆసియా ఖండంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన చర్చి క్రిస్మస్ పండుగ సందర్భంగా శాంతా క్లాస్ వేషధారణలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ వ్యతిరేకంగా మత్తు బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా యువతకు మరియు ప్రజలకు భక్తులకు సందేశాలతో అవగాహన కల్పిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తనవంతు కృషి చేస్తున్నారు. జాతరలు ఉత్సవాలు వారంతా సంతలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు గంజాయికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్యం చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య ఆర్థిక సమస్యలు మరియు ప్రమాదాలు అగత్యాలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. అందుకే యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రం భారతదేశం గా పేరు తీసుకురావాలని కోరడం జరిగింది ధూమపానం మద్యపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైకు పట్టుకుని ఫ్లెక్సీ తో శాంతా క్లాస్ వేషధారణలో ప్రచారం చేస్తూ రాష్ట్రం మొత్తం గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గంజాయి మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోని వాటిని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీమహేందర్, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**శివంపేట్ డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** శివంపేట్ మండల్ గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ పెంజర్ల నర్సింలు, మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య, 8వ వార్డ్ మెంబర్ మల్లేష్, బుడిగి జంగం అధ్యక్షులు రాజు , కార్యకర్తలు శివంపేట్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామి రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.. ఈ కార్యక్రమాల్లో శివంపేట్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండలంలోని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీలు

- క్రీడాకారులకు మహిపాల్ రెడ్డి బహుమతుల అందజేత



**మనోహరాబాద్, డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఈ నెల 23 నుండి స్థానిక తెలంగాణ క్రీడా ప్రాంగణం లో జరుగుతున్న 10వ తెలంగాణ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలికల సాఫ్ట్ బాల చాంపియన్షిప్ పోటీలు గురువారం ముగిశాయని మెదక్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ముగింపు సమావేశానికి మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిటుకుల మహిపాల్ రెడ్డి , టిఆర్ఎస్ నాయకుడు పొట్టోల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిలు గా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ చాంపియన్షిప్ లో తెలంగాణ నుండి 20 జిల్లా ల బాలికల జట్లు పాల్గొన్నాయి.

తుది పోరు లో నిజామాబాద్ జిల్లా జట్టు మహబూబ్నగర్ జట్టు పై 6-5 స్కోర్ తేడా తో విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. మహబూబ్నగర్ జట్టు రజత పతకాన్ని అందుకుంది.

మూడవ స్థానం కోసం జరిగిన పోటీలో ఆతిథ్య మెదక్ జిల్లా జట్టు వరంగల్ జట్టు పై 8-3 స్కోర్ తేడా తో విజయం సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ముగింపు కార్యక్రమం లో సాఫ్ట్ బాల అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు ,తెలంగాణ సాఫ్ట్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి కుమారి రేణుక, సైబర్ క్రైం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, మనోహరాబాద్ ఉప సర్పంచ్ వెంకట రెడ్డి ,మెదక్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ శర్మ , కోశాధికారి గోవర్ధన్ గౌడ్, శ్రీనివాస్, సురేష్ , భిక్షపతి మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.



స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని, అదే అభివృద్ధి మార్గంలో భవిష్యత్తును నిర్మించుకునే బలమైన పునాదిగా మారుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సూచించారు.గురువారం , నర్సాపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో. పూడూరి నాగరాజు ఏర్పాటు చేసిన భవాని ఫార్మసీ మెడికల్ స్టోర్ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఉద్యోగాలకే పరిమితమవకుండా స్వయం ఉపాధి దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలు, సేవారంగ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభ్యున్నతికి కూడా తోడ్పాటు లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, హుస్సేన్, సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, సాయి యాదవ్,మురళి, బాబు, అరవింద్ రెడ్డి, శ్రీకాంత్,సాయి, చిన్న, తదితరులు పాల్గొన్నారు. **నర్సాపూర్, (సిరి న్యూస్):**

# సొంత ఖర్చుతో బోరుబావి ఏర్పాటు

- వెల్దుర్తి గ్రామ ఉపసర్పంచ్ కమ్మరి శ్రవణ్
- అభినందిస్తున్న గ్రామస్తులు



**వెల్దుర్తి, డిసెంబర్ 25, ( సిరి న్యూస్) :** గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడమే లక్ష్యం గా పనిచేస్తనని వెల్దుర్తి మేజర్ గ్రామ ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ అన్నారు. తన సొంత ఖర్చుతో వెల్దుర్తి మండల కేంద్రంలోని ఖబ్రా స్తాన్ లో ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్, 14 వార్డు సభ్యుడు కటికే మహమ్మద్ హు స్సేన్ లు తమ సొంత నిధులతో గురువారం బోరు వేయించడం జరిగింది. నాపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి గెలిపించిన వార్డు ప్రజల కు అలాగే గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, వార్డ్ సభ్యులు శాకారం శ్రీనివాస్ గౌడ్ , వసంత, నర్సింలు, కొమురయ్య, రంగమ్మ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, రమేష్ చందర్, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని అధిగమించి వార్డ్ మెంబర్ గా గెలిచిన మీర్ గయాసోద్దీన్



**చేగుంట డిసెంబర్ 25,సిరి న్యూస్) :** చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మీర్ గయాసోద్దీన్ ఒక దివ్యాంగుడు కానీ ప్రజల మనసులో ఒక సేవకుడు, మొన్న జరిగిన స్తానిక ఎన్నికల్లో వార్డ్ మెంబర్ గా పోటీ చేసీ తన సమీప అభ్యర్థి పై భారీ మెజార్టీతో గెలిచారు ,ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ . నేను ఒక వికలాంగుడిని ఐదు మంది పోటీలో ఉన్న నన్ను గెలిపించినందుకు వార్డు ఉన్న ప్రజలకు,ముందుగా ధన్యవాదములు తెలిపారు . నా వార్డు లో ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సర్పంచ్ తో తెలిపి,నాతోటి వార్డ్ మెంబర్లతో కలిసి వార్డు, గ్రామ అభివృద్ధికి తన శ్రయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

# ప్రజల సంక్షేమమే సీజీఆర్ లక్ష్యం



- సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మశానవాటికల వద్ద బోరు ఏర్పాటు

**గుమ్మడిదల, డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** గుమ్మడిదలలోని కానుకుంట రోడ్డు ప్రాంతంలో ఉన్న స్మశాన వాటిక తో పాటు ఎస్సీ స్మశాన వాటికలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా బోర్ వేయించారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు తీసుకు రావడం జరుగుతుంది అక్కడ మంచినీటి సదుపాయం లేకపోవడం మూలాన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకురావడంతో తన సంస్థ ద్వారా నూతనంగా బోరు వేయించడం జరిగింది . నీరు పడడంతో అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానవాటికలకు వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేదల అవసరాలు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సిజిఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్ హుస్సేన్, దేవేందర్ రెడ్డి, మల్లారెడ్డి, శంకర్ పంతులు, కిరణ్ కుమార్ శర్మ, మొగులయ్య, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, పాల సత్తయ్య, బొడ్డు కృష్ణ, మ్యకల యాదగిరి, బాల్ శెట్టి, వెంకటేష్, రవీందర్, వినోద్, సతీష్, సత్తయ్య, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సొంత నిధులతో జెర్సీల పంపిణీ




**పటాన్ చెరు , డిసెంబర్ 25, (సిరి న్యూస్) :** క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈనెల 25 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న 72 వ సీనియర్ కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న సంగారెడ్డి జిల్లా పురుషుల, మహిళల జట్టుకు 30 వేల రూపాయల సొంత నిధులతో కొనుగోలు చేసిన జెర్సీలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామీణ స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా వివిధ అంశాల్లో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే జనవరిలో జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరు ఆతిథ్యం ఇవ్వబోతుందని తెలిపారు. పటాన్ చెరు పట్టణాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.




## పటాన్‌చెరు జేపీ కాలనీలో క్రిస్మస్ వేడుకలు



**పటాన్ చెరు, డిసెంబర్ 25, (సిరి న్యూస్) :** గురువారం నాడు క్రిస్మస్ పండుగ సందర్భంగా పట్టణ పరిధి లోని జె పీ కాలనీ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రపంచ మానవాళికి యేసు క్రీస్తు దీవెనలు ఉండాలని పటాన్ చేరు జేపీ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాల తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు కేక్, చాక్లెట్లు పంచి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్కురి నర్సింహ రెడ్డి, ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, మాజీ పి సి సి కార్యదర్శి మతీన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు జ్యోతి, ప్రవీణ, లక్ష్మీ నాయుడు, అక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద దళిత కుటుంబానికి
# ప్రసాద్ రెడ్డి ఆర్థికసాయం




**కోహిర్ డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** కోహిర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన ఒక నిరుపేద దళిత కుటుంబానికి జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన జోగు లక్ష్మమ్మ సుభాష్ ల కుమారుడు మహేందర్ వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో విషయం తెలుసుకున్న ప్రసాద్ రెడ్డి స్పందించి గురువారం బాధితులకు 20,000 నగదు వివాహ నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అందంగా ఉండడం తన బాధ్యతని పేర్కొన్నారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రసాద్ రెడ్డి, లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమ స్వరూపి చర్చిలో
# క్రిస్మస్ సంబరాలు

- చర్చి ఫాదర్ డానియల్ రాజు



**సదాశివ పేట . డిసెంబర్ 25 (సిరి న్యూస్) :** సదాశివపేట లోని క్రిస్మస్ పండుగ సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో లోని ప్రేమ స్వరూపి చర్చి లో గురువారం నాడు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ డానియల్ రాజు మాట్లాడుతూ జన్మ ప్రపంచంలో ఉన్న ప్రతి మానవుల కొరకు ఏసుక్రీస్తు లోకానికి వచ్చిన దేవుడవు అని తెలిపారు. అనంతరం భక్తులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.